# చిన్నారుల్లో చదవడం అలవాటుగా చేయాలి



2 లో..

**పుస్తకాలు ఆవిష్కరిస్తున్న జిల్లా అదనపు కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి**

*ఆసిఫాబాద్ రూరల్ ,ప్రభాతవార్త :* చిన్నారుల్లో చదవడం అలవాటు చేసే విధంగా ప్రతి ప్రాథమిక పాఠశాలలో ఆకస్తికరమైన కథల పుస్తకాలను అందుబాటులో ఉంచడం జరిగిందని జిల్లా అదనపు కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలో అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలను సందర్శించారు.


# ఆదిలాబాద్ వార్త

అదిలాబాద్, మంచిర్యాల, అసిఫాబాద్, నిర్మల్,

సోమవారం 19, జూన్ 2023 | 8 పేజీలు


## చిరు చినుకు కోసం చిన్నబోతున్న

# రైతన్నలు

2 లో..



*బోథ్,ప్రభాతవార్త:* వ్యవసాయ భూములు సారవంతం చేసుకొని మబ్బుల కోసం ఎదురు చూస్తున్న రైతులు గత ఏడాది జూన్ మాసం మొదటి వారంలోనే వర్షాలు నమోదయ్యాయి. రైతులు సమయానికి విత్తనాలు నాటి ఎవరి పనుల్లో వారు నిమగ్నమై ఉన్నారు. గత ఏడాదితో పోలిస్తే ఈ సంవత్సరం రైతన్నలు మే నెలలోనే వ్యవసాయ భూములు సారవంతం చేసుకొని ముందుగానే ఎరువులు సమకూర్చుకొని విత్తనాలు పెట్టడానికి రెఓడీగా ఉన్నారు. కాగా జూన్ మాసంలో వర్షాలు మొదలవలసి ఉండగా ఇప్పటి వరకు ఒక్క చినుకు కూడా నేల రాలకపోవడంతో మబ్బుల కోసం మేఘాల వైపు దీనంగా చూస్తున్న రైతులు జూన్ మొదటి వారంలో వర్షాలు కురిసినట్లయితే పెట్టిన విత్తనాలు ఇప్పటి వరకు విత్తుకొని మొలకెత్తి ఉండాల్సిన తరుణమిది కానీ ఇప్పటి వరకు రుతుపవనాల జాడలేక వర్షాల కోసం గ్రామాల నుంచి పట్టణాల వరకు చిన్నారుల నుంచి మొదలుకొని పండుమూసలి వరకు కప్పతల్లి ఆటలు ఆడుకుంటూ వారు నమ్మిన దేవుళ్లకు పూజలు చేస్తూ చినుకు కోసం ఇప్పుడా అప్పుడా అని ఎదురు చూస్తున్నన రైతన్నలు కాగా జూన్ మొత్తం వర్షాలు కురవ నట్లయితే జులైలో



వివరాలు 2 లో..

## దశాబ్ది ఉత్సవాల్లో పాత్రికేయుల..

# స్థానం ఎక్కడ ?



- పాత్రికేయుల ఊసే లేని తెలంగాణ ఉత్సవాలు...
- రాష్ట్ర సాధనలో ముందు వరసలో ఉన్న ఫోర్త్ ఎస్టేట్(కలం యోధులు)...
- మాపై ఈ చిన్న చూపు అలసత్వం ఎందుకు?
- ఉద్యమ కాలంలో మీరు ఇచ్చిన మాటను మరిచారా?

*ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త* ఆనాటి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావంలో ఉద్యమానికి ఊపిరులూదిన కలం కార్మికులను పట్టించుకొని ప్రజాప్రతినిధులు అధికారులు తెలంగాణ రాష్ట్రం కోసం అహర్నిశలు శ్రమించి తమ కలంతో ఉద్యమ స్పూర్తిని రగిలించి, ఉవ్వెత్తున ఉద్యమాన్ని జనబాహుల్యంలోకి తీసుకెళ్లి, గల్లీ నుండి ఢీల్లీ వరకు ప్రత్యేక్షంగా, పరోక్షంగా రాష్ట్ర సాధనలో పాలుపంచుకొని పోరాటలు చేసి అమరులైన పాత్రికేయులు కూడా ఉన్నారు.

2లో...

## మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికి....

## త్రాగునీరు అందిస్తున్న అపర..

# భగీరథుడు



- త్రాగునీటిని అందించడంలో దేశానికే ఆదర్శం
- స్వచ్ఛమైన త్రాగునీరు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమే
- రాష్ట్ర మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి

2 లో..

**దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మంచినీటి పండగ..**

# త్రాగునీరు

-మిషన్ భగీరథ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్న తెలంగాణ ప్రభుత్వం

--జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్



*ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త* రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి ఇంటికి శుద్ధమైన త్రాగునీరు అందిం చేందుకు ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా చేపట్టిన మిషన్ భగీరథ కార్యక్రమం జిల్లాలో పకడ్బంధీగా అమలు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు.

వివరాలు 2 లో..

# క్లరికల్ ఉద్యోగుల పై పనిభారం తగ్గించాలి

**-సిక్కాతోనే క్లరికల్ హక్కుల సాధన సాధ్యం**
**-ఆటో ప్రమోషన్ పాలసీ అమలు చేయాలి**
**-సిక్కా అధ్యక్షుడు బొల్లం మధు మోహన్**



*నస్పూర్, ప్రభాతవార్త*

క్లరికల్ ఉద్యోగుల పై పని భారం తగ్గించాలని, క్లర్కులల విధి, విధానాలు స్పష్టంగా ఉండాలని సింగరేణి కాలరీస్ క్లరికల్ అసోసియేషన్(సిక్కా) అసోసియేషన్ సెంట్రల్ కమిటీ అధ్యక్షుడు బొల్లం మధు మోహన్ తెలిపారు. ఆదివారం సిసిసిలోని సింగరేణి ఆఫీసర్స్ క్లబ్‌లో సిక్కా సింగరేణి స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశానకి అన్ని డివిజన్ల నుండి ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1978లో క్లరికల్ ఉద్యోగుల హక్కుల సమస్యల సాధన కోసం సిక్కాను ఏర్పాటు చేసుకోవడం జరిగిందని సిక్కాతోనే క్లర్కుల హక్కులు సాధించుకుంటామని తెలిపారు.



ఈ మధ్యకాలంఓ సిక్కా కార్యక్రమాలు తగ్గిన సంఘం నిర్వీర్యం మాత్రం కాలేదన్నారు. నేడు క్లరికల్ సిబ్బంది అనేక సమస్యలతో సతమతమవుతున్నారని, అందుకే సిక్కాకు పునర్జీవం పోస్తున్నామన్నారు. అధికారుల మాదిరిగా క్లరికల్ ఉద్యోగులకు హాఫ్ డే లీవ్ సౌకర్యం కల్పించాలన్నారు. ఆటో ప్రమోషన్ పాలసీ అమలు చేసి, కోలిండాయలో మాదిరిగా క్లర్కులకు ప్రతి ఐదు సంవత్సరాలకు ఒక ప్రమోషన్ కల్పించాలన్నారు. పదవీ విరమణ పొందే నాటికి క్లరికల్ ఉద్యోగులు ఎగ్జిక్యూటివ్ స్థాయిలో ఉండాలన్నారు. అధికారులకు ఇస్తున్నట్టు లీవ్ ఎన్ కాష్‌మెంట్ కల్పించాలన్నారు. గెలిచిన సంఘాల మైన్స్ కమిటీ, ఏరియా కమిటీ, సెంట్రలన 11 కమిటీలో క్లర్కులకు ప్రాతినిధ్యం కల్పించాలన్నారు. కంప్యూటర్ అలవెన్స్ చెల్లించాలన్నారు. క్లర్క్స్ పై పనిభారం తగ్గించాలని, దీని కోసం కంపెనీ వ్యాప్తంగా ఉన్న ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.



అంతకు ముందు అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సారంగపాణి మాట్లాడుతూ సిక్కాను బలోపేతం చేయడం కోసం యూనిన్లకు అతీతంగా అంతా కలిసి పని చేయాలన్నారు. కార్మికులకు, అధికారులకు మధ్య వారధిగా ఉంటూ క్లరికల్ ఉద్యోగులు పని చేస్తున్నారని అన్నారు. సిక్కా ఆధ్వర్యంలో ఇబ్బందుల్లో ఉన్న వారికి తోడ్పాటు అందిస్తామని, ఆర్థిక ఇబ్బందుల కారణంగా చదువు కొనసాగించలేక పోతున్న వారికీ చేయూతనందిస్తామన్నారు. ఈ సందర్భంగా 8 తీర్మానాలను చేసి ఆమోదించారు. ఈ సందర్భంగా సెంట్రల్ కమిటీ ఉపాధ్యక్షుడు ముస్కె సమ్మయ్యను ఎన్నుకున్నారు.

**-శ్రీరాంపూర్ బ్రాంచ్ నూతన కమిటీ ఎన్నిక...**

శ్రీరాంపూర్ ఏరియా బ్రాంచ్ ఉపాధ్యక్షునిగా కన్నం సాంబయ్య, ఏరియా కార్యదర్శిగా కే.శ్రీధర్, కోశాధికారిగా జిల్లాల రవి, జాయింట్ సెక్రటరీగా జి.విజయ లక్ష్మి, బద్రి బుచ్చయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా సుద్దాల శ్రావణ్ కుమార్, యన్.వాసవి, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులుగా నాగలక్ష్మి, మల్లేష్ కుమార్, ఏ.మహేష్, కే.సురేష్, ఈ.సురేష్, శివశంకర్, సురేష్‌తో పాటు అడ్వైయజరీ కమిటీ సభ్యులుగా పెట్టం లక్ష్మణ్, డి.ముత్తయ్య, దుస్స పోశం, వి.రాధాకృష్ణలను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో అసోసి యేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస రావు, ఉపాధ్యక్షులు ముస్కె సమ్మయ్య, దుర్గా ప్రసాద్ నాయకులు గోపిక మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి కష్టాలుతీర్చిన ఆపద్బాంధవుడు సీఎం కేసీఆర్

**- ఆనాడు ఉన్న నీళ్ల కష్టాలు నేడు లేవు**

*కడెం, ప్రభాతవార్త :*



తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా కడెం మండల కేంద్రంలోని మిషన్ భగీరథ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మంచినీళ్ల పండుగకు ఎమ్మెల్యే రేఖా నాయక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉమ్మడి పాలనలో కిలోమీటర్ల దూరం వెళ్లి వ్యవసాయబావులు, బోర్లు, చెలిమెల నుంచి నీళ్లు తెచ్చుకునేందుకు అవస్థలు పడ్డ జనం నేడు మండు వేసవిలోనూ ఇంటిముంగిటకే నీళ్లు వస్తుండడంతో హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. పల్లెలు, పట్టణాల్లో ప్రతీ ఇంటికి స్వచ్ఛమైన తాగునీటిని అందిస్తున్నామన్నారు. తాగునీటి సమస్యతో దశాబ్దాల పాటు ఇబ్బందులు పడ్డ ప్రజలకు మిషన్ భగీరథతో సీఎం కేసీఆర్ శాశ్వత పరిష్కారం చూపించారన్నారు. నీటి శుద్ధి కేంద్రం వద్ద ప్రత్యేక కార్యక్రమం చేపట్టి నీటిని శుద్ధి చేసి నల్లాల ద్వారా ప్రతీ ఇంటికి నీటిని అందిస్తున్నారన్నారు. దాంతో ప్రజల తాగునీటి కష్టాలు తీరాయి అన్నారు. అనంతరం నీటి శుద్ధి కేంద్రం వద్ద జరిగే ప్రక్రియను పరిశీలించగా అధికారులు ఈ ప్రక్రియను ఎమ్మెల్యే గారికి విశ్లేషించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు వరం సీఎం సహాయనిధి

**... జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు**

*కాగజ్‌నగర్ రూరల్ ,ప్రభాతవార్త :*

సీఎం సహాయనిధి పథకం నిరుపేద కుటుంబాలకు వరంలా మారిందని కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ కోనేరుకు కృష్ణారావు అన్నారు. ఆదివారం కాగజ్‌నగర్ మండలంలోని చింతగూడ గ్రామానికి చెందిన లబ్ధిదారునికి మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే కోనేరు కోనప్ప నివాసంలో పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చింతగూడ గ్రామానికి చెందిన గుర్లే సోని అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొంది సీఎం రిలీఫ్ ఫండ్ కోసం దరఖాస్తు చేసుకోగా ఎమ్మెల్యే కోనేరు కోనప్ప సహకారంతో మంజూరైన 36 వేల రూపాయల చెక్కులను అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చింతగూడ గ్రామ సర్పంచ్ ఆత్రం సంజీవ్, మాజీ ఎంపిటిసి నికూరె నాగేందర్, ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు ఉన్నారు.

## లబ్దిదారుల ఇంటి వద్దకే వెళ్లి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణి

*కాగజ్‌నగర్ ,ప్రభాతవార్త :*



పట్టణానికి చెందిన పలువురు అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొంది సీఎం రిలీఫ్ ఫండ్ కొరకు దరఖాస్తు చేసుకోగా రాష్ట్ర ప్రభుత్వం ద్వారా మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే కోనేరు కోనప్ప సహకారంతో స్వయంగా పలు వార్డుల్లోని కౌన్సిలర్లు మంజూరైన లబ్ధిదారుల ఇంటికి వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేద ప్రజలకు ఇచ్చే సీఎం కేసీఆర్ కష్టకాలంలో ఆదుకునే కుటుంబ పెద్దగా నిలుస్తున్నాడని సంతోషం వ్యక్తం చేశారు. 30వ వార్డులో మంజూరైన లబ్ధిదారులకు కౌన్సిలర్ కీర్తి రేఖ శ్రీనివాస్‌తో పాటు 7,14,6,26,24,21,22 వార్డులో ఆయా వార్డుల కౌన్సిలర్లు బీఆర్ఎస్ నాయకులు లబ్ధిదారులకు మంజూరైన చెక్కులను ఇంటింటికి వెళ్లి పంపిణి చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా రైతు సమన్వయ కమిటి అధ్యక్షుడు కోంద్ర జగ్గాగౌడ్, నియాజుద్దీన్ బాబా,పిరిసింగుల జైచందర్, వనమాల రాము,ఎల్లేష్,జైచందర్, వి.వి ప్రసాద్ తదితరులు ఉన్నారు.

## మన్‌కి బాత్ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్

*కాగజ్‌నగర్ టౌన్ ,ప్రభాతవార్త :*

పట్టణంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ 102వ మన్ కీ బాత్ కార్యక్రమాన్ని బీజేపి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ కార్యకర్తలతో కలిసి వీక్షించారు. వీరితో పాటు జిల్లా ప్రధాన కార్యదర్శి ధోని శ్రీశైలం, తాలూకా కన్వీనర్ వీరభద్ర చారి, సీనియర్ నాయకుడు ఠాగూర్ విజయ్ సింగ్, బీజేవైకం జిల్లా ప్రధాన కార్యదర్శి మందాడే సుధాకర్, సీనియరన నాయకుడు జిలకర పోచం, మొండయ్య, నానాజీ తాటి రాజేందర్ మనోజ్‌కుమార్ సింగ్, చంద్రమౌళజ, అనిల్ , కృష్ణస్వామి, దెబ్బటి శ్రీనివాస్, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

## వర్షాలు కురవాలని దేవతామూర్థులకు అభిషేకం

*కాగజ్‌నగర్ రూరల్ ,ప్రభాతవార్త :*

వర్షాలు కురిసి పాడి పంటలు సంవృద్ధిగా పండాలని కాగజ్‌నగర్ మండలంలోని ఈస్‌గాం గ్రామ ప్రజలు ఆదివారం పూజలు చేశారు. డప్పుల చప్పుళ్లతో బిందెలతో చల్లని నీటిని మహిళలు బిందెలతో తీసుకొచ్చి ఈస్‌గాం శివమల్లన్న ఆలయంలోని శివమల్లన్న స్వామి, దేవతామూర్థులైన శ్రీ కాలభైరవ స్వామి, శ్రీ వీరభద్ర స్వామి, మహాకాళీ, శీతలమాత, ఆంజనేయస్వామి, నాగదేవతలను ప్రార్థిస్తూ ఈస్‌గాం గ్రామ ప్రజల చల్లని నీటితో అభిషేకం చేశారు.

# మొక్కల పండుగను జయప్రదం చేయండి

*ఆసిఫాబాద్ రూరల్ ,ప్రభాతవార్త :*

మొక్కల పండుగలో ప్రతీ ఒక్కరూ పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని జిల్లా అటవీ శాఖ అధికారి నీరజ్ కుమార్ టిబ్రేవాల్ పేర్కొన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని అటవీశాఖ కార్యాలయంలో దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం జిల్లా వ్యాప్తంగా నిర్వహించనున్న హరితోత్సవ కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హరితోత్సవం కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా వివిధ శాఖల ఆధ్వర్యంలో మొక్కలు నాటనున్నట్లు తెలిపారు. విద్యా సంస్థల ఆవరణలో 100 మొక్కలకు తక్కువ కాకుండా నాటాలని, గ్రామ పంచాయతీ పరిధిలో వీలైనన్నీ ఎక్కువ మొక్కలు నాటే ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. నాటిన మొక్కలు ఎప్పటికప్పుడు సంరక్షించాలని సూచించారు. జిల్లా అటవీ శాఖ కార్యాల యం ఆవరణలో నిర్వహించనున్న ప్రత్యేక కార్యక్ర మంలో జిల్లాలోని ప్రముఖులు పాల్గొ నున్నట్లు తెలిపారు. ఉ దయం 8.30 నుండి 10.30 వరకు వివిధ రకాల కార్యక్రమాలతో పాటు చివరగా జిల్లా కేంద్రంలో బైక్ ర్యాలీ నిర్వ హించనున్నట్లు తెలిపారు. హరితోత్సవ కార్యక్రమంలో ప్రతీ ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ రేంజ్ అధికారి అప్పల కొండ, అటవీ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



## నాటుసారా పట్టివేత

*సిర్పూర్(టి) ,ప్రభాతవార్త :*

సిర్పూర్(టి) మండలంలోని పారిగామ గ్రామంలో నాటుసారా స్థావరాలపై పోలీసుల దాడులు నిర్వహించారు. పారిగాం గ్రామానికి చెందిన దంద్రి గోపాల్ ఇంటి వద్ద గుడుంబా అమ్ముతున్నట్లు సమాచారం మేరకు దాడులు నిర్వహించారు. 15 లీటర్ల నాటుసారా పట్టుకొని గోపాల్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ దీకొండ రమేష్ గౌడ్ తెలిపారు. ఎవరైనా నాటుసారా అక్రమంగా తయారు చేసి అమ్మినచో వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ దాడుల్లో రాజ్‌కుమార్, శ్రీనివాస్, శంకర్ పాల్గొన్నారు.